TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 67 | 05 గురువారం నవంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

అమెరికన్లే టార్గెట్: భారీ కాల్ సెంటర్ మోసాన్ని ఛేదించిన ఈడీ

అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకున్న ఫేక్ కాల్ సెంటర్ స్కామ్

నలుగురు కీలక నిందితులను అరెస్ట్ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్

ఇప్పటివరకు రూ. 261 కోట్లు కొల్లగొట్టినట్టు దర్యాప్తులో గుర్తింపు

అమెరికా ప్రభుత్వ అధికారులమని నకిలీ ఐడీలతో బెదిరించి మోసాలుహవాలా, క్రిప్టో మార్గాల ద్వారా భారత్‌కు నగదు బదిలీఅమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న భారీ ఫేక్ కాల్ సెంటర్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కుంభకోణంలో కీలకపాత్ర పోషించిన ముంకార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. నిందితులను నాంపల్లిలోని ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, కోర్టు వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించింది.

ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారు

కేటీఆర్ ఘాటు విమర్శలు

- కాంగ్రెస్, బీజేపీలపై కేటీఆర్ ఘాటు విమర్శలు
- కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ, బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు
- తెలంగాణకు కేంద్రం ఏం ఇచ్చిందని అమిత్ షాను ప్రశ్నించిన కేటీఆర్
- రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలపై విమర్శలు



కాంగ్రెస్, బీజేపీ రెండూ తెలంగాణకు అన్యాయం చేస్తున్న పార్టీలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికి పోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ అయితే.. బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు.అమిత్ షా హైదరాబాద్‌కు వస్తే బండి సంజయ్ బాడీగార్డ్‌లా వ్యవహరించారని కేటీఆర్ విమర్శించారు. ...మిగతా 2 లో...



కండక్టర్ ప్రవళిక కుటుంబానికి రూ.10 లక్షల

ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం

- ప్రయాణికురాలి దాడిలో గాయపడిన మహిళా కండక్టర్ ప్రవళిక మృతి
- మృతురాలి తల్లికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పొన్నం హామీ
- ఉస్మానియా మార్చురీ వద్ద ప్రవళిక మృతదేహానికి నివాళి అర్పించిన మంత్రి

ప్రయాణికురాలి దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన టీజీఎస్ఆర్టీసీ మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక (24) కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ...మిగతా 2 లో...

మియాపూర్ భూములు అమ్మొద్దు, పేదలకు పంచివ్వండి

- మియాపూర్ 550 ఎకరాల భూమిని అమ్మవద్దన్న కేటీఆర్
- పేదలు, అమరవీరులు, ఉద్యమకారులకు కేటాయించాలని డిమాండ్
- ఏడాదిలో కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా

మియాపూర్‌లోని 550 ఎకరాల ప్రభుత్వ భూమి వస్తే అమ్మేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆ భూములను అమ్మి సొమ్ము చేసుకోవాలని చూడకుండా, పేదలు, అమరవీరులు, ఉద్యమకారులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఈరోజు బీఆర్ఎస్‌లో చేరారు ...మిగతా 2 లో...



ఉదయం 11 గంటలకే ఆయన నోటి నుంచి మద్యం వాసన వచ్చేది... రాహుల్‌కు నిర్మల సవాల్..!

సోషల్ మీడియాలో కాదు.. దమ్ముంటే సభలో చర్చకు రండి


- భగవంత్ మాన్‌పై రాహుల్ గాంధీ తీవ్ర వ్యక్తిగత విమర్శలు
- రోజూ మద్యం సేవించే సీఎం డ్రగ్స్‌పై పోరాడలేరని వ్యాఖ్య
- పంజాబ్ పాలన కేజ్రీవాల్, అమిత్ షా చేతుల్లో ఉందని ఆరోపణ
- రాష్ట్రంలో పరిశ్రమలు పెరిగితేనే యువతకు ఉపాధి లభిస్తుందని సూచన
- ప్రధాని మోదీతో చర్చకు తాను సిద్ధమంటూ మరోసారి సవాల్



పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో వ్యక్తిగత విమర్శలు చేశారు. ఆయనకు మద్యపానం సేవించే అలవాటు ఉందని, అలాంటి వ్యక్తి రాష్ట్రంలో మాదకద్రవ్యాల సమస్యను ఎలా పరిష్కరిం చగలరని ప్రశ్నించారు. సంగ్రూర్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'ఇన్సాఫ్ ర్యాలీ'లో పాల్గొన్న రాహుల్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.గతంలో తాను, భగవంత్ మాన్ లోక్‌సభ సభ్యులుగా ఉన్నప్పటి సంఘటనను రాహుల్ గుర్తు చేసుకున్నారు. "ఉదయం 11 గంటలకే ఆయన నోటి నుంచి మద్యం వాసన వచ్చేది" అని సంచలన ఆరోపణ చేశారు. మద్యం సేవించడం ఆయన వ్యక్తిగత విషయం కావొచ్చని, కానీ ప్రతిరోజూ మత్తులో ఉండే ముఖ్యమంత్రి మాదకద్రవ్యాల వల్ల కలిగే బాధను ఎలా అర్థం చేసుకోగలరని నిలదీశారు. పంజాబ్‌కు డ్రగ్స్ సమస్యపై నిజంగా బాధపడే నాయకుడు అవసరమని అన్నారు. ...మిగతా 2 లో...

- మోదీ బహిరంగ చర్చకు రావాలన్న గాంధీ
- ఘాటుగా స్పందించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- చర్చలకు సరైన వేదిక పార్లమెంట్ అని స్పీష్టీకరణ
- సమాధానాలు వినకుండా సభ నుంచి వాకౌట్ చేయడంపై విమర్శలు
- ఆధారాలతో చర్చకు వచ్చి, ప్రజాస్వామ్య సంస్థలను గౌరవించాలని సూచన

బహిరంగ చర్చకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సిద్ధమా? అంటూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విసిరిన సవాల్‌పై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. చర్చలకు సరైన వేదిక పార్లమెంట్ అని, సోషల్ మీడియా కాదని తేల్చిచెప్పారు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతాలో రాహుల్ గాంధీని ఉద్దేశించి ఆమె వరుస పోస్టులు చేశారు."రాహుల్ జీ, చర్చకు వేదికను ఎంచుకోమని మీరు ప్రధానిని కోరుతున్నారు. దానికి ఇప్పటికే ఒక వేదిక ఉంది, అదే పార్లమెంట్. దానికి మీరే ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు" అని నిర్మలా పార్లమెంటులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేద్దామని హోంమంత్రి అమిత్ షా సోమవ?" అని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం సమాధానం చెప్పేందుకు ప్రయత్నించిన ప్రతిసారీ కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు సభ నుంచి వాకౌట్ చేస్తున్నారని నిర్మలా సీతారామన్ ఆరోపించారు. ...మిగతా 2 లో...



పోలవరం-బనకచర్ల లింక్‌పై రేవంత్ సర్కార్ ద్వంద్వ వైఖరి

- చంద్రబాబుకు రేవంత్ రెడ్డి గురుదక్షిణ ఇస్తున్నారన్న కవిత
- నదీ జలాల వినియోగంపై ప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేదని విమర్శ
- పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు జరిగే నష్టాన్ని గుర్తించాలని సూచనద



పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నదీ జలాల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేదని, ఈ విషయం ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశాలతో మరోసారి బహిర్గతమైందని ఆమె విమర్శించారు.ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశాల్లో రాష్ట్ర అధికారులు గోదావరి – కావేరి నదుల అనుసంధానాన్ని సమ్మక్క సాగర్ నుంచి చేపట్టాలని కోరుతుంటే... మరోవైపు కేంద్ర హోంమంత్రి అధ్యక్షతన జరిగిన దక్షిణాది రాష్ట్రాల కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సమ్మతి తెలపడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని కవిత ఆరోపించారు. ...మిగతా 2 లో...

"డెమొక్రాట్లతో కలిసి పనిచేస్తా".. ఎన్నికల ఫలితాలతో స్వరం మార్చిన ట్రంప్

- అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లకు ఘోర పరాజయం
- హౌస్, సెనెట్ రెండింటినీ కైవసం చేసుకున్న డెమోక్రాట్లు
- ఫలితాల తర్వాత బిగొచ్చిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ఓటర్లు రిపబ్లికన్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పారు. ఎన్నికల ఫలితాలకు ముందు వరకు డెమోక్రాట్లు ప్రవేశపెట్టే ప్రతీ బిల్లును వీటో చేస్తానని గర్జించిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఘోర పరాజయం తర్వాత అనూహ్యంగా స్వరం మార్చారు. దేశ శ్రేయస్సు కోసం డెమోక్రాట్లతో కలిసి పనిచేయడానికి సిద్ధమని ప్రకటించారు. "ఈ ఎన్నికల్లో నేను బ్యాలెట్‌పై లేను, ఒక వేళ ఉండుంటే మేము భారీ మెజారిటీతో గెలిచేవాళ్లం" అని వ్యాఖ్యానించారు ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు అంచనాలకు మించి ప్రతినిధుల సభ (హౌస్), సెనెట్ రెండింటినీ కైవసం చేసుకోవడంతో ట్రంప్ ఈ మేరకు దిగిరాక తప్పలేదు. ...మిగతా 2 లో...

తమిళ సినీ పరిశ్రమకు సీఎం విజయ్ ప్రభుత్వం గుడ్ న్యూస్.. ఇకపై రోజుకు 6 షోలు!

- తమిళనాడులో కొత్త సినిమాలకు రోజుకు 6 షోలకు అనుమతి
- రిలీజైన మొదటి వారం పాటు వర్తించనున్న కొత్త నిబంధన
- సీఎం జోసెఫ్ విజయ్ అధ్యక్షతన ప్రభుత్వం కీలక ఉత్తర్వుల జారీ
- సినీ సంఘాల విజ్ఞప్తి మేరకు నిబంధనలను సవరించిన సర్కార్



తమిళ సినీ పరిశ్రమకు అక్కడి ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. రాష్ట్రంలోని థియేటర్లలో కొత్తగా విడుదలయ్యే తమిళ చిత్రాలకు రోజుకు ఆరు షోలు ప్రదర్శించుకునేందుకు అనుమతి ఇస్తూ ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. సినిమా విడుదలైన మొదటి వారం రోజుల పాటు ఈ వెసులుబాటు ఉంటుందని ప్రభుత్వం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ ఆరు షోలను ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు తెల్లవారు జామున 2:30 గంటల మధ్య ప్రదర్శించు కోవచ్చని తెలిపింది.గత కొంతకాలంగా తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసి యేషన్, తమిళ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, తమిళనాడు థియేటర్ అండ్ మల్టీప్లెక్స్ ఓనర్స్ అసోసియేషన్ వంటి పలు సినీ సంఘాలు ప్రభుత్వానికి ఈ మేరకు విజ్ఞప్తి చేస్తున్నాయి. ...మిగతా 2 లో...

TGTEL/26/A5513
వార్తదీపిక

స్థానిక ఎన్నికల్లో ఉద్యోగులు కూటమికే అండగా నిలిచారు: మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు

పోస్టల్ బ్యాలెట్లలో వైసీపీ కన్నా రెట్టింపు ఓట్లు కూటమికి వచ్చాయని వెల్లడి

గత ప్రభుత్వం పెట్టిన రూ.40 వేల కోట్ల బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని హామీ

12వ పీఆర్సీ సహా మిగిలిన డిమాండ్లను త్వరలో పరిష్కరిస్తామన్న అశోక్ బాబు

తుపానులు, ఎన్నికల వేళ శ్రమించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపిన టీడీపీ నేత

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యోగులు కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారని, పోస్టల్ బ్యాలెట్ల ద్వారా తమ సంపూర్ణ మద్దతు తెలిపారని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు అన్నారు. ప్రజలు దీపావళి కానుకగా 95 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి అద్భుత విజయాన్ని అందించారని ఆయన పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 164 సీట్లు ఇచ్చిన స్ఫూర్తితోనే స్థానిక ఎన్నికల్లోనూ ప్రజలు కూటమిని ఆశీర్వదించారని తెలిపారు.సాధారణంగా ప్రభుత్వాలపై ఉద్యోగుల్లో అసహనం ఉంటుందని, కానీ ఈసారి పోస్టల్ బ్యాలెట్లలో వైసీపీకి వచ్చిన ఓట్లకు రెట్టింపు స్థాయిలో కూటమికి ఓట్లు వచ్చాయని అశోక్ బాబు వివరించారు. ఇది కూటమి ప్రభుత్వంపై ఉద్యోగ వర్గాలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. ఇటీవల రెండు తుపానులు, ఎన్నికలు ఏకకాలంలో వచ్చినా రెవెన్యూ, వైద్య, అగ్నిమాపక, పురపాలక, పౌరసరఫరాల, అంగన్‌వాడీ, విద్యుత్ శాఖల ఉద్యోగులు రేయింబవళ్లు కష్టపడి పనిచేశారని, వారి నిబద్ధతకు కూటమి తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నామని చెప్పారు.గత జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు రూ.40 వేల కోట్ల బకాయిలు పెట్టిందని, సీపీఎస్ రద్దు హామీని విస్మరించి, రివర్స్ పీఆర్సీ అమలు చేసి, చివరకు ఉద్యోగుల జీపీఎఫ్ డబ్బులను కూడా వాడుకుని వారిని తీవ్రంగా నష్టపరిచిందని అశోక్ బాబు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగుల బకాయిలను అంచెలంచెలుగా చెల్లిస్తోందని, ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు, పెన్షన్లు అందిస్తోందని తెలిపారు. ఇప్పటికే 16 వేల మంది టీచర్లు, 6 వేల మంది పోలీసుల నియామకాలు చేపట్టామని గుర్తుచేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్లు, ఈహెచ్ఎస్ చెల్లింపులు వెంటనే అందిస్తున్నామని, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సైతం జీతం, గ్రాట్యుటీ, సెలవులను సక్రమంగా అమలు చేస్తున్నామని వివరించారు. 12వ పీఆర్సీతో సహా ఉద్యోగుల మిగిలిన డిమాండ్లను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగ సంఘాలు ప్రభుత్వంతో సహృదయ సంబంధాలు కొనసాగించాలని ఆయన కోరారు.

వర్షంలో విమానం ఎగరడం సురక్షితమేనా? పైలట్ ఏం చెప్పాడంటే..!

వర్షంలోనూ విమాన ప్రయాణం సురక్షితమే

భరోసా ఇచ్చిన ఇండిగో పైలట్

టేకాఫ్, ల్యాండింగ్‌లో వైపర్ల వినియోగం

దృశ్యమానత పెంచే రెయిన్ రెపెల్లెంట్

మంచు పేరుకోకుండా యాంటీ ఐస్ టెక్నాలజీ

వర్షం పడుతున్నప్పుడు విమానంలో ప్రయాణించాలంటే చాలామందికి ఆందోళన కలుగుతుంది. బయట వాతావరణం సరిగా కనిపించకపోతే పైలట్లు విమానాన్ని ఎలా నడుపుతారు? భారీ వర్షంలో విమానం సురక్షితంగా ప్రయాణించగలదా? ఇలాంటి సందేహాలకు ఇండిగో పైలట్ కెప్టెన్ ప్రదీప్ కృష్ణన్ సమాధానమిచ్చారు. వర్షంలోనూ విమాన ప్రయాణం సురక్షితమేనని ఆయన భరోసా ఇచ్చారు.ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న ఓ వీడియోలో.. వర్షం పడుతున్నప్పుడు విమానాన్ని నడిపేందుకు కాక్‌పిట్‌లో ఉపయోగించే ప్రత్యేక పరికరాల గురించి వివరించారు. బయట దృశ్యాలు స్పష్టంగా కనిపించకపోయినా.. విమానంలోని ఆధునిక పరికరాల సాయంతో పైలట్లు మార్గాన్ని గుర్తిస్తూ ప్రయాణాన్ని కొనసాగిస్తారని తెలిపారు. వైపర్లు, రెయిన్ రిపెల్లెంట్ కార్లలో మాదిరిగానే విమానాల విండ్‌షీల్డ్‌పైనా వైపర్లు ఉంటాయి. వీటిని ప్రధానంగా టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో ఉపయోగిస్తారు. వర్షపు నీరు కారణంగా పైలట్లకు ఎదురయ్యే ఇబ్బందిని తగ్గించేందుకు విండ్‌షీల్డ్‌పై ప్రత్యేకమైన రెయిన్ రిపెల్లెంట్ ద్రావణాన్ని పిచికారీ చేస్తారు. దీనివల్ల ముందు వైపు దృశ్యాలు మరింత స్పష్టంగా కనిపిస్తాయి.వెదర్ రాడార్ కీలకం విమానంలో ఉండే వెదర్ రాడార్.. ప్రయాణ మార్గంలో ఎదురయ్యే వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పైలట్లకు తెలియజేస్తుంది. వాతావరణ తీవ్రతను వేర్వేరు రంగుల ద్వారా సూచిస్తుంది. దీంతో ప్రమాదకర వాతావరణ పరిస్థితులను ముందుగానే గుర్తించి తగిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. జారిపోకుండా యాంటీ స్కిడ్ వ్యవస్థ వర్షం కారణంగా రన్‌వేపై నీరు నిలిచినప్పుడు విమానం చక్రాలు జారిపోయే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో విమానం అదుపు తప్పకుండా యాంటీ స్కిడ్ వ్యవస్థ తోడ్పడుతుంది. చక్రాలు నీటిపై తేలినట్లుగా మారి రన్‌వేతో పట్టును కోల్పోయే ఆక్వాప్లానింగ్ పరిస్థితిని నివారించడంలో ఇది సహాయపడుతుంది. మంచు పేరుకోకుండా యాంటీ ఐస్ విమాన ప్రయాణంలో ఉష్ణోగ్రతలు బాగా తగ్గి మంచు పేరుకునే పరిస్థితులు ఎదురైనప్పుడు యాంటీ ఐస్ వ్యవస్థను ఉపయోగిస్తారు. విమానంలోని కీలక భాగాలపై మంచు ఏర్పడకుండా వేడి సాయంతో ఈ వ్యవస్థ పనిచేస్తుందని కెప్టెన్ వివరించారు.వర్షంలో విమాన ప్రయాణం సురక్షితమేనా అన్న ప్రశ్నకు కెప్టెన్ ప్రదీప్ కృష్ణన్.. కచ్చితంగా సురక్షితమేనని సమాధానమిచ్చారు. అయితే వాతావరణం తీవ్రంగా ప్రతికూలంగా ఉన్నప్పుడు భద్రతకు ప్రాధాన్యమిస్తూ విమానాల ఆలస్యం, దారి మళ్లింపు లేదా రద్దు వంటి నిర్ణయాలు తీసుకోవచ్చని విమానయాన నిపుణులు వివరిస్తున్నారు.



తమిళ సినీ పరిశ్రమకు సీఎం విజయ్ ప్రభుత్వం గుడ్ న్యూస్.. ఇకపై రోజుకు 6 షోలు!

మొదటిపేజీ తరువాయి

కొత్త సినిమాలకు తొలి వారంలో ప్రేక్షకుల ఆదరణ ఎక్కువగా ఉంటుందని, ఈ సమయంలో షోల సంఖ్య పెంచడం వల్ల పరిశ్రమకు, థియేటర్ల యజమానులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని వారు తమ అభ్యర్థనలో పేర్కొన్నారు. ఈ విజ్ఞప్తులపై సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరమే సీఎం జోసెఫ్ విజయ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. వాస్తవానికి 1957 నాటి తమిళనాడు సినిమాస్ (రెగ్యులేషన్) నిబంధనల ప్రకారం రాష్ట్రంలో రోజుకు కేవలం నాలుగు షోలకు మాత్రమే అనుమతి ఉండేది. అయితే, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సినీ పరిశ్రమ కోరిక మేరకు, కొత్త సినిమాలకు మొదటి వారం రోజులు, అలాగే పండుగలు, ప్రభుత్వ సెలవు దినాలు, శని, ఆదివారాల్లో రోజుకు ఐదు షోలకు అనుమతి ఇచ్చింది. ఇప్పుడు దానిని మరో అడుగు ముందుకు వేసి ఆరు షోలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.కొత్త సినిమాలకు విడుదలైన మొదటి వారం మాత్రమే కాకుండా, స్థానిక పండుగ రోజులు, ప్రభుత్వ సెలవులు, వారాంతాల్లో (శని, ఆదివారాలు) కూడా రోజుకు ఆరు షోలు ప్రదర్శించుకోవచ్చని ప్రభుత్వం తన ప్రకటనలో వివరించింది. ప్రభుత్వ తాజా నిర్ణయంపై తమిళ సినీ పరిశ్రమకు చెందిన నిర్మాతలు, పంపిణీదారులు, థియేటర్ల యజమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి పరిశ్రమకు అండగా నిలిచినందుకు ముఖ్యమంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

"డెమొక్రాట్లతో కలిసి పనిచేస్తా".. ఎన్నికల ఫలితాలతో స్వరం మార్చిన ట్రంప్

మొదటిపేజీ తరువాయి

ఎన్బీసీ న్యూస్ అంచనాల ప్రకారం, 435 స్థానాలున్న ప్రతినిధుల సభలో డెమోక్రాట్లు 256 సీట్లు గెలుచుకునే అవకాశం ఉంది. అదేవిధంగా, 100 మంది సభ్యులున్న సెనెట్‌లో కనీసం 54 స్థానాలు దక్కించుకుని స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించారు. ధరలు తగ్గిస్తానని, ప్రజల జీవితాలను సులభతరం చేస్తానని 2024 ఎన్నికల్లో ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన ట్రంప్, ఆ తర్వాత ఆ హామీలను పక్కనపెట్టారు. అమెరికాను గొప్పగా మార్చేందుకు టారిఫ్‌లు విధించడం, ఇరాన్‌లో ప్రభుత్వ మార్పు కోసం యుద్ధానికి దిగడం, వైట్‌హౌస్ సుందరీకరణ వంటి భారీ ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ఇవే ఆయన పట్ల ప్రజాగ్రహానికి కారణమయ్యాయి.రిపబ్లికన్లకు కంచుకోటలైన టెక్సాస్, కాన్సాస్, దక్షిణ కరోలినా వంటి రాష్ట్రాల్లో పార్టీ ఓటమి పాలుకావడం ఆయన అంచనాలను తీవ్రంగా దెబ్బతీసింది. కాన్సాస్‌లో 95 ఏళ్ల రిపబ్లికన్ల గుత్తాధిపత్యానికి తెరదించుతూ డెమోక్రాట్ అభ్యర్థి ఆడమ్ హామిల్టన్ సెనెటర్‌గా గెలిచారు. టెక్సాస్ గవర్నర్‌గా హినా హినోజోసా ఎన్నికవడంతో 36 ఏళ్ల రిపబ్లికన్ పాలనకు ముగింపు పడింది. ట్రంప్ స్వయంగా ఎంపిక చేసిన అభ్యర్థులు సైతం ఓడిపోవడం ఆయనకు వ్యక్తిగతంగా పెద్ద ఎదురుదెబ్బ.ఈ ఓటమితో పార్టీపై ట్రంప్ పట్టు సడలుతుందని, ఆయనను వ్యతిరేకించే వారి సంఖ్య పెరుగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అధ్యక్షుడిగా మిగిలిన రెండేళ్లలో ఆయన దూకుడుకు కళ్లెం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఫలితాల తర్వాత 'పొలిటికో'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, "రెండేళ్ల పాటు ప్రతీదాన్నీ వీటో చేస్తూ కూర్చోవాలని నేను అనుకోవడం లేదు. దేశానికి మంచి జరిగేలా చూసేందుకు డెమోక్రాట్లతో కలిసి పనిచేస్తాం" అని తెలిపారు.అయితే, డెమోక్రాట్లు మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు. ప్రతినిధుల సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టనున్న హకీమ్ జెఫ్రీస్ మాట్లాడుతూ, "మేము కీలకమైన మార్పులు తీసుకురావాల్సి ఉంది. ఇప్పుడున్న వ్యవస్థలు సరిగా లేవు. అమెరికా ప్రజలకే ప్రాధాన్యత ఇచ్చే కాంగ్రెస్ కావాలి" అని స్పష్టం చేశారు. దీంతో రాబోయే రెండేళ్లలో ట్రంప్ పాలన ఎలా సాగుతుందనేది ఆసక్తికరంగా మారింది.

యూఎస్ ఎన్నికల్లో రిపబ్లికన్ల ఓటమి.. వ్యంగ్యంగా స్పందించిన ఎలాన్ మస్క్


మొదటిపేజీ తరువాయి

"మేం 300 మిలియన్ డాల ర్లకు పైగా ఖర్చు చేసిన ప్రచారాన్ని ఎదుర్కొన్నాం. సోషల్ మీడియా అల్గారిథమ్‌లను శాసించే బిలియ నీర్లకు వ్యతిరేకంగా పోరాడాం" అని మస్క్‌ను ఉద్దేశించి విమర్శించారు. ట్రంప్ హయాంలో రాజకీయాలు ఒక క్రీడగా, ట్రోలింగ్‌గా మారాయని ఆయన ఆరోపించారు.ఈ ఎన్నికల ప్రచారంలో రిపబ్లికన్ పార్టీకి మస్క్ అతిపెద్ద ఆర్థిక మద్దతుదారులలో ఒక రిగా నిలిచారు. ఎన్బీసీ న్యూస్ ప్రకారం.. రిపబ్లికన్ పార్టీ కాంగ్రెస్ ప్రచారాల కోసం ఆయన సుమారు 250 మిలియన్ డాలర్లు ఖర్చు చేశా రు. ఇంత భారీగా ఖర్చు చేసినా రిపబ్లి కన్లకు పరాజయం తప్పలేదు. డెమొక్రాట్ల విజయం టెక్నాలజీ, కృత్రిమ మేధ (ఏఐ) భవిష్యత్తుపై కొత్త ఆందోళనలను రేకెత్తిస్తోంది. ఈ ఫలితాల ప్రభావంతో స్టాక్ ఫ్యూచర్లు పడిపోయాయి. టెక్నాలజీ, డేటా సెంటర్ రంగాలపై డెమొక్రాట్ల విధానాలు ఎలా ఉంటాయోనన్న ఆందోళన మార్కెట్ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈ విజయంతో కాంగ్రెస్‌పై పూర్తి పట్టు సాధించిన డెమొక్రాట్లు, ట్రంప్ శాసనపరమైన అజెండాను సవాలు చేయడానికి సిద్ధమవుతున్నారు.

పోలవరం–బనకచర్ల లింక్‌పై రేవంత్ సర్కార్ ద్వంద్వ వైఖరి

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ నీటి హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతుందని, 2024లోనే తెలంగాణ జాగృతి తరఫున తాము దీనిని వ్యతిరేకించామని గుర్తుచేశారు. "రాష్ట్రానికి హక్కుగా దక్కాల్సిన 250 టీఎంసీల గోదావరి జలాలను సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుకు 'గురుదక్షిణ'గా చెల్లించుకుంటున్నారు" అని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆమోదంతోనే ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో ముందుకెళ్లేందుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తోందని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పోలవరం–బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు జరిగే నష్టాన్ని గుర్తించాలని కవిత హెచ్చరించారు. ఈ ప్రాజెక్టుపై కేంద్రం జరిపే అన్ని సంప్రదింపుల నుంచి తెలంగాణ తక్షణమే వైదొలగాలని, ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం వెంటనే లేఖ రాయాలని ఆమె డిమాండ్ చేశారు.



ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారు

కేటీఆర్ ఘాటు విమర్శలు

మొదటిపేజీ తరువాయి

ప్రియాంక గాంధీ భద్రతా సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పక్కకు నెట్టేశారని ఆరోపించారు. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ కరీంనగర్ ప్రజల గౌరవాన్ని దిగజార్చవద్దని హితవు పలికారు. తనకంటే చిన్నవాడైన అమిత్ షాకు రాంచందర్‌రావు కాళ్లకు నమస్కరించడమేంటని ప్రశ్నించారు.అమిత్ షా తెలంగాణకు వచ్చి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయారని, రాష్ట్రానికి ఏం ఇచ్చారని కేటీఆర్ నిలదీశారు. ఒక్క మెట్రో ప్రాజెక్టు, జాతీయ ప్రాజెక్టు లేదా విద్యాసంస్థనైనా మంజూరు చేశారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసమే తాపత్రయపడుతున్నారని విమర్శించారు. వారానికి రెండుసార్లు ఢిల్లీకి వెళుతూ ఆయన 'ఈఎంఐ ముఖ్యమంత్రి'గా మారిపోయారని ఎద్దేవా చేశారు. అడవులు నరికే వీరప్పన్‌ను అటవీశాఖ మంత్రిని చేసినట్లుగా.. భూములు అమ్మే బ్రోకర్‌ను ముఖ్యమంత్రిని చేస్తే ఎలా ఉంటుందో అలా ఉందని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

కండక్టర్ ప్రవళిక కుటుంబానికి రూ.10 లక్షల

ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం

మొదటిపేజీ తరువాయి

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ మేరకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం, ఆర్టీసీ తరఫున కలిపి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రవళిక తల్లికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ వద్ద ప్రవళిక మృతదేహానికి మంత్రి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రవళిక కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మిట్టగూడెం వద్ద అక్టోబర్ 25న ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. టికెట్ డబ్బుల చిల్లర విషయమై ప్రయా ణికు రాలు మౌనికతో జరిగిన గొడవలో... ప్రవళికను కదులుతున్న బస్సు నుంచి కిందకు తోసే యడంతో ఆమె వెనుక చక్రాల కింద పడి తీవ్రంగా గాయ పడ్డారు. పది రోజు లుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి ఆమె కన్నుమూ శారు. ఈ ఘటనపై ఇప్పటికే నిందితురాలైన ప్రయాణికురాలిని పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు.

మియాపూర్ భూములు అమ్మొద్దు, పేదలకు పంచివ్వండి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... "మియాపూర్‌లోని 550 ఎకరాల్లో 200 ఎకరాలు పేదల ఇళ్లకు, 100 ఎకరాలు అమరవీరులకు, మరో 100 ఎకరాలు ఉద్యమకారులకు కేటాయించండి. మిగిలిన భూమిలో పాఠశాలలు, కాలేజీలు కడితే మనస్ఫూర్తిగా స్వాగతిస్తాం" అని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ఏడాదిలోపే కేసీఆర్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం వచ్చాక ఈ భూముల వ్యవహారాలపై దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చే చిత్తశుద్ధి ఉందా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఎక్కడో 80 కిలోమీటర్ల దూరంలోని ఎర్రవెల్లిలో కాకుండా, హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న మియాపూర్‌లోనే అమరవీరులకు ఇళ్లు కట్టివ్వాలని సవాల్ విసిరారు. 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ' పేరుతో జరుగుతున్న స్కాంలో భాగస్వాములైతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పారిశ్రామికవేత్తలను ఆయన హెచ్చరించారు.

సోషల్ మీడియాలో కాదు.. దమ్ముంటే సభలో చర్చకు రండి

రాహుల్‌కు నిర్మల సవాల్..!

మొదటిపేజీ తరువాయి

"సమాధానాలు డిమాండ్ చేసేటప్పుడు, వాటిని వినే బాధ్యత కూడా ఉంటుంది. ఎన్నోసార్లు మీరు, మీ పార్టీ సభ్యులు ప్రభుత్వం స్పందిస్తున్న సమయంలోనే సభ నుంచి వాకౌట్ చేశారు. అలాంటప్పుడు చర్చకు అంత ఆసక్తిగా ఉన్నామని ఎలా చెప్పుకుంటారు?" అని ఆమె నిలదీశారు.ప్రతిపక్షాల ఆందోళనలతో పార్లమెంట్ సమావేశాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతున్నాయని ఆమె విమర్శించారు. "మీకు చర్చపై నిజంగా అంత ఆసక్తి ఉంటే, ముందు పార్లమెంట్ కార్యకలాపాలు సజావుగా సాగేలా సహకరించవచ్చు కదా?" అని ప్రశ్నించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నివాసంలో నిర్వహించిన "మాక్ పార్లమెంట్" కార్యక్రమాన్ని కూడా ఆమె తప్పుబట్టారు. అది "మాక్ పార్లమెంట్" కన్నా "పార్లమెంటును అవహేళన చేయడం"లా ఉందని ఎద్దేవా చేశారు.ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గురించి మాట్లాడేవారు ముందుగా ప్రజాస్వామ్య సంస్థలను గౌరవించాలని హితవు పలికారు. "'డరో మత్' (భయపడొద్దు) అని మీరు అంటుంటారు కదా. అలాంటప్పుడు వాస్తవాలతో, ఆధారాలతో సభకు రండి, విమర్శలను ఎదుర్కోండి, సమాధానాలు వినడానికి కూర్చోండి" అని రాహుల్ గాంధీకి నిర్మలా సీతారామన్ సవాల్ విసిరారు.

ఉదయం 11 గంటలకే ఆయన నోటి నుంచి

మద్యం వాసన వచ్చేది...

మొదటిపేజీ తరువాయి

ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం పంజాబ్‌ను పాలించడం లేదని, రాష్ట్రాన్ని ఢిల్లీ నుంచి నడిపిస్తున్నారని రాహుల్ ఆరోపించారు. "పంజాబ్ పాలనను సగం అరవింద్ కేజ్రీవాల్, మరో సగం కేంద్ర హోంమంత్రి అమిత్ షా నడుపుతున్నారు. భగవంత్ మాన్ కేవలం అక్కడ కూర్చుంటున్నారు అంతే" అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పంజాబ్ నుంచే పాలన అందిస్తామని స్పష్టం చేశారు. మూడేళ్లలో డ్రగ్స్‌ను అంతం చేస్తానన్న అమిత్ షా వ్యాఖ్యలను కొట్టిపారేసిన రాహుల్, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అంతకాలం కొనసాగకపోవచ్చని అన్నారు.గతంలో పంజాబ్‌లో మాదకద్రవ్యాల సమస్య పెరిగిపోతోందని తాను హెచ్చరించినప్పుడు బీజేపీ, అకాలీదళ్ తన మాటలను పట్టించుకోలేదని రాహుల్ గుర్తుచేశారు. రాష్ట్రంలో డ్రగ్స్, గ్యాంగ్‌స్టర్ సంస్కృతిని నిర్మూలించాలంటే పరిశ్రమలు, ఫ్యాక్టరీలు స్థాపించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి రాహుల్ గాంధీ మరోసారి సవాల్ విసిరారు. మోదీతో ముఖాముఖి చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, కేవలం ఐదు నిమిషాల్లోనే మోదీ ఒక "దేశద్రోహి" అని, ఆయన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేతిలో కీలుబొమ్మ అని నిరూపించగలనని అన్నారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

కాబోయే ప్రధాని రాహుల్ గాంధీయే..!

దేశానికి సేవలందించిన నెహ్రూ కుటుంబం..!


రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే అవకాశం లేదా..?

అమిత్ షా మాట్లాడటం సరికాదు..?

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి, నవంబర్ 4, వార్త దీపిక న్యూస్ :

దేశానికి ప్రధాన మంత్రి అయ్యే ఆవకాశం రాహుల్ గాంధీకి లేదని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నెహ్రూ కుటుంబం అనేక సేవలు అందించారని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి రాకముందు ఒకసారి అలోచన చేసుకోవాలని, మీ కుటుంబ సభ్యులని అడిగి తెలుసుకోవాలని అమిత్ షా కు సవాల్ చేశారు. మోడీ ప్రధాన మంత్రిగా 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారని, 2004లో సోనియా గాంధీ నేతృత్వం లో యూపీఏ ప్రభుత్వం ఏర్పడిందని, సోనియా, రాహుల్ గాంధీనీ ప్రధాని కావాలని ఎంపీలు అందరు తీర్మానం చేసిన పదవులకు త్యాగం చేసిన గొప్ప కుటుంబం నెహ్రూ కుటుంబమని వివరించారు. దేశ మన్మోహన్ సింగ్ ను ప్రధాని చేశారని, కానీ రాహుల్ గాంధీ తిరస్కరించి మీరే ఉండాలి మీ నేతృత్వం లోనే పని చేస్తామని చెప్పిన చరిత్ర రాహుల్ గాంధీ అని గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకం తీసుకొచ్చి దేశంలో పేద ప్రజలను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. అమిత్ షా మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. రానున్న ఎన్నికలో 17 పార్లమెంట్ స్థానాలకు 14 ఎంపీ స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమావ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ కి బలం ఉందని, బిజేపీకీ బలం లేదని వివరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఓట్లు తీసుకునే ప్రయత్నం బీజేపీ చేస్తుందని తెలిపారు. నెహ్రూ డైరెక్షన్ లోనే కదా సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణ ను దేశంలో విలీనం చేయించిందని, అరే మా ఇంటి వారిని కుడా మీ ఖాతాలో వేసుకున్నారని పేర్కొన్నారు.



మున్సిపల్ కార్పొరేషన్ పరిస్థితి పేనం మీదినుండి పాయ్యిలో పడ్డట్టుంది

అటోళ్లు ఇటు ఇటోళ్లు అటు మారి అవినీతి ఆరోపణలు చేసుకుంటుండ్రు

బిఆర్ఎస్ నాయకుడి వద్ద రికార్డులుంటే ఎందుకు దాయడం

ప్రజల సమస్యలు గాలికొదిలేసి చిల్లర మల్లర కొట్లాడాలేంటి

డంపు యార్డు సమస్య,విలీన గ్రామాల అభివృద్ధి,అంతర్గత రోడ్లు అభివృద్ధి,పౌర సేవలు వీటిపై దృష్టి సారించాలి

సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ నవంబర్ 04(ప్రజాక్రాంతి)

మున్సిపల్ కార్పొరేషన్ పరిస్థితి పేనం మీది నుండి పొయ్యిలో పడ్డట్టయిందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకవర్గంలో కీలకంగా వ్యవహరించిన వారే ఈరోజు బిజెపి పాలకవర్గంలో ఉన్నారని నరమాంసం అలవాటుపడ్డ వారిని సాధువులుగా మారమంటే ఎలా సాధ్యమని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ను ప్రశ్నించారు.గత పాలకవర్గం పై అనేక ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ప్రజలు బీజేపీ మాయమాటలు నమ్మి ఓటు వేశారని కానీ పరిస్థితి పేనం మీది నుండి పొయ్యిలో పడ్డ చందంగా మారిందని నరేందర్ రెడ్డి విమర్శించారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా ఒకవైపు డంపు యార్డు సమస్య మరొక వైపు విలీన గ్రామాల డివిజన్లలో అనేక రోడ్లు తట్టెడు మట్టి పోయని పరిస్థితి ఉందని, నగరంలో అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని,పౌర సేవలు సరిగా అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వీటిపై శ్రద్ధ వహించాల్సింది పోయి వీటన్నిటినీ గాలికి వదిలేసి నాలుగురోజులకొకసారి మీడియా ముందుకు వచ్చి ఇదిగో అదిగో అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారించిందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని యుఐడిఎఫ్ కు పూర్తి నిధులు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని యూసిఎఫ్ లో కూడా 75 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ఇవే కాకుండా కరీంనగర్ అభివృద్ధికి మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం తరపున రావాల్సిన నిధులు మంజూరు చేయించడానికి సిద్ధంగా ఉన్నారని ఇప్పటికైనా చిల్లర మల్లర కొట్లాటలు మాని అభివృద్ధిపై దృష్టి సారించాలని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకుడి వద్ద నిజంగానే ఆడియో రికార్డులు ఉంటే వెంటనే ప్రజల ముందు పెట్టాలని అమ్మవారి ఆలయంలో ప్రమాణం చేసే దమ్ము రెండు పార్టీల నాయకులకు లేదని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ గంట శ్రీనివాస్ నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జీడి రమేష్,దన్న సింగ్,షబానా మహమ్మద్,దండి రవీందర్,మామిడి సత్యనారాయణ రెడ్డి,కుర్ర పోచయ్య,లక్కిరెడ్డి కిరణ్ రెడ్డి,సాయిరాం, జిలుకర రమేష్, ఖలీల్, సుదర్శన్, హనీఫ్,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.



ఏల్ నీనో ఎఫెక్ట్ నేపథ్యంలో తాగునీటికి ముందస్తు కార్యాచరణ కలెక్టర్

డిసెంబర్ తర్వాత సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా నిలిచిపోయే అవకాశం

నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవడంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

ప్రతి నీటి బొట్టు ను ఒడిసి పట్టాలి

రాబోయే రోజుల్లో ప్రజలకు నీటి భద్రతను అందించాలి.

నీటి నిల్వలు, నీటి వనరుల లభ్యతను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షించాలిలి

హవేలీ ఘన్‌పూర్ మండలం సర్ధన గ్రామంలో చెక్ డ్యామ్ పరిశీలన

మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

వార్త దీపిక న్యూస్

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉండటంతో మెదక్ జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలకు సిద్ధమవుతోంది. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.ఈ నేపథ్యంలో హవేళి ఘన్‌పూర్ మండలం సర్ధన గ్రామంలోని చెక్‌డ్యామ్‌ను మిషన్ భగీరథ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం, తాసిల్దార్ సింధు రేణుకు రాష్ట్ర ప్రభుత్వక్టర్ సూచించారు.గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న మిషన్ భగీరథ నల్లాలను ట్ట సమయంలోనే ఆన్ చేసి నీటి విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మిగతా సమయాలలో మోటార్ ఆఫ్ చేసి పెట్టుకోవాలన్నారు ఇందువల్ల బోర్లలో భూగర్భ జలాలు సమృద్ధిగా పెరుగుతాయన్నారు. అంతేకాకుండా విద్యుత్ పొదుపు అవు తుందన్నారు. గ్రామాలలో ఉన్న త్రీఫేస్ మోటార్ నుండి నీటిని .గా.ఎ.= ట్యాంక్ కి వినియోగించుకోవాలని త్రీఫేస్, సింగల్ ఫేస్ కరెంటు మరమ్మత్తులు గ్రామాలలో బోర్లు ఫ్లషింగ్ , డిపెన్ నింగ్ , హై రింగ్ సంబంధిత విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి లభ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా పరిస్థితులను నిరంతరం అంచనా వేస్తూ, దీర్ఘకాలిక సమస్యలు ఉన్న ఆవాసాల్లో సరఫరా అంతరాయాలను ముందుగానే గుర్తించాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రాబోయే రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారుఎల్‌నినో ప్రభావాన్నిఎదుర్కొనేందుకు మెదక్ జిల్లాలో చేపడుతున్న చర్యలు కేవలం తాత్కాలిక నీటి కొరతను అధిగమించేందుకు మాత్రమే కాకుండా భవిష్యత్తు తరాలకు నీటి వనరులను అందుబాటులో ఉంచేందుకు ఉపయోగపడనున్నాయి. అని వివరించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



జీర్లపల్లి -- ఝరసంగం వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి..!

బిఆర్ఎస్ యువ నాయకుడు శశివర్ధన్ రెడ్డి

ఝరసంగం, నవంబర్ 4, వార్త దీపిక న్యూస్ :



జీర్లపల్లి గ్రామం నుండి ఝరసంగం మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి తీవ్ర దుస్థితికి చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిఆర్ఎస్ సీనియర్ యువ నాయకుడు శశివర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారి మార్గం ద్వారా జీర్లపల్లి, చిలమామిడి, ఏడాకులపల్లి, ఇస్లాంపూర్, జనగామ, బోరేగావ్ బోపన్ పల్లి ఫ్యాలవరం,దేవరంపల్లి తదితర గ్రామాల ప్రజలు ప్రతిరోజూ వందల సంఖ్యలో మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు.రోడ్డు అధ్వానంగా ఉండటంతో వాహనదారులు, విద్యార్థులు, రైతులు, నిత్యం ప్రయాణించే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో కూడా ఈ రహదారిపై ప్రయాణించడం కష్టంగా మారిందన్నారు.సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఈ రహదారి పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని శశివర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు.



బిఆర్ఎస్ పార్టీలో చేరిన బంజారా నాయకులు

జహీరాబాద్, నవంబర్ 4, వార్త దీపిక న్యూస్ :

తెలంగాణ లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపాల్, శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు, మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోపాల్ బిఆర్ఎస్ పార్టీలో చేరడం సంతోషకరమని, వారి చేరికతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. బంజారా సమాజ అభ్యున్నతికి, ప్రజా సమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, కేసీఆర్ నాయకత్వంపై నమ్మకంతో పార్టీలో చేరిన గోపాల్ సముచిత గుర్తింపు, గౌరవం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి మండల ముఖ్య నాయకులు గోపాల్, సంజీవ్ పవార్, శేఖపూర్ తండా సర్పంచ్ మోహన్ చౌహాన్, మొగుడంపల్లి మండల నాయకులు, గోపాల్ శ్రీను, శంకర్ ,రాజు పవార్ , విజయ్ రాథోడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యతోనే విలువ, ఉన్నత స్థానం.

నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్

వార్త దీపిక న్యూస్

.విద్యార్థులకు గైడ్స్ పంపిణీ కరీంనగర్ : విద్యతోనే మనిషికి విలువ అని, ఉన్నత స్థానం లభిస్తుందని, కష్టపడి చదివి కలలను సాకారం చేసుకోవాలని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్లోని ఓ ఫంక్షన్ హాల్లో సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులందరూ, ముఖ్యంగా ఆడపిల్లలు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపీ దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ భవిష్యత్ తరాలకు ఉన్నత విద్యను అందించాలనే ఉద్దేశంతో 26 ఏండ్లుగా విద్యార్థులకు గైడ్లతో పాటు వారి ఉన్నత విద్యకు సహకారం అందిస్తున్నట్టు చెప్పారు. ఎంఐఎం పార్టీ తరపున ఇప్పటి వరకు 4 లక్షలకు పైగా విద్యార్థుల చదువుకు సహకారం అందించినట్టు చెప్పారు. వేలాది మంది దారుస్సలాంకు వచ్చి, తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీకి కృతజ్ఞతలు తెలిపిన సందర్భాలున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విద్యతోనే సమాజంలో సమూల మార్పులు చేయవచ్చని, ఆడ పిల్ల చదివితే, కొన్ని తరాలు బాగుపడుతాయని సూచించారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు వందకు వంద మార్కులే సుమారు 200 మందికి పైగా విద్యార్థులకు గైడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాన్ సమి, ఎంఐఎం నగర అధ్యక్షుడు అతిఫ్ ఆతినా, జనరల్ సెక్రెటరీ మోసిన్ మోహియుద్దీన్, జాయింట్ సెక్రటరీ అజర్ దబీర్, ఖమరుద్దీన్, బర్కత్ అలీ, ఖుర్షిద్, కార్పొరేటర్లు ఇబ్రహీం, మజీద్ హుస్సేన్, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఎంఐఎం నాయకులు, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



TGTEL/26/A5513 వార్త దీపిక

ఏపీ మున్సిపల్ ఎన్నికల విజయంపై జనసేన నేతల హర్షం

పవన్ కళ్యాణ్ నాయకత్వానికి ప్రజల మద్దతు .. దాసరి రావిష్

వార్త దీపిక న్యూస్

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి సాధించిన విజయంపై మహబూబాబాద్ జిల్లా జనసేన పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వం పై ప్రజలు విశ్వాసం ఉంచారని పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ దాసరి రావిష్ పేర్కొన్నారు. ఈ విజయం ప్రజాస్వామ్యానికి, ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబమని అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన జనసేన అభ్యర్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ, పవన్ కళ్యాణ్ అవినీతి రహిత పాలన లక్ష్యంగా చేస్తున్న కృషికి ప్రజల మద్దతు లభిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మెరుగు చక్రపాణి, డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చింత రమేష్, నాయకులు ఎండీ ఆసిఫ్, వేర్పుల అనిల్, కె. ఉదయ్, మేకల గోపాల్, తగరం వివేక్, చక్రధర్, రాధాకృష్ణన్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని విజయోత్సవం నిర్వహించారు.



ఆర్టీసీ కండక్టర్ ప్రవళిక మృతి బాధాకరం

ప్రవళిక కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ

వార్త దీపిక న్యూస్



అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామ సమీపంలో గత నెల 25వ తేదీన జరిగిన ఆర్టీసీ బస్సు వివాదంలో తీవ్రంగా గాయపడిన ఆర్టీసీ కండక్టర్ ప్రవళిక మృతి చెందడం అత్యంత బాధాకరమని మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ ఆవేదన వ్యక్తం చేశారు.బస్సు వివాదం నేపథ్యంలో చోటుచేసుకున్న ఘటనలో కండక్టర్ ప్రవళిక బస్సు టైర్ల కింద పడి తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించగా, అప్పటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో మృతి చెందినట్లు సమాచారం.ప్రవళిక మృతి పట్ల పాల్వంచ దుర్గ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విధి నిర్వహణలో జరిగిన ఈ విషాద ఘటనలో ఒక మహిళా ఉద్యోగిని ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ప్రవళిక కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి తీవ్ర విషాదంలో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవళిక కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, కుటుంబంలో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించి, బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఇలాంటి కష్ట సమయంలో ప్రవళిక కుటుంబ సభ్యులు ధైర్యం కోల్పోకుండా ఉండాలని, సమాజంలోని ప్రతి ఒక్కరూ వారికి అండగా నిలిచి మనోధైర్యం కల్పించాలని పాల్వంచ దుర్గ విజ్ఞప్తి చేశారు.ప్రవళిక మృతి పట్ల మరోసారి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆమె కుటుంబానికి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన టీజేఎస్ రాష్ట్ర కమిటీ

వార్త దీపిక న్యూస్)

తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ కోదండరాం నాయకత్వంలో టీజేఎస్ రాష్ట్ర కమిటీ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలతో పాటు స్థానిక సమస్యలను చర్చించినట్లు తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కెర రాజు తెలిపారు. ఎల్నినో కారణంగా ఇబ్బంది పడుతున్న రైతులను ఆదుకోవాలని, విద్యార్థులకు రావాల్సిన ఫీజ్ రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల కోసం తగిన సహాయక చర్యలను తీసుకోవాలని పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, వారు ముఖ్యమంత్రిని కోరగా దానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ముక్కెర రాజు తెలిపారు.



సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో టన్నేజ్ బేసిస్ మాయాజాలం...!



టన్నేజ్ కాంట్రాక్టు ఎందుకు? ఆన్‌లైన్ మస్టర్ల నాటకం ఎందుకు...?

కాంట్రాక్టర్‌కు లాభాలా...? కార్మికులకు కష్టాలా...? సింగరేణికి ఆర్థిక భారమా...?

టన్నేజ్ విధానం తొలగించి ఎం అండ్ ఆర్ మస్టర్లు అమలు చేస్తే సంస్థకు ఆదా కాదా...?

18 ఏళ్ల ప్లాంట్ చరిత్రలో ఎన్నడూ లేని విధానాలపై ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలి...!

వార్త దీపిక న్యూస్

కోట్లాది రూపాయల ప్రజాధనంతో నడుస్తున్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో అసలు ఏం జరుగుతోంది? టన్నేజ్ బేసిస్ కాంట్రాక్టు ఒకవైపు.. ఆన్‌లైన్ మస్టర్ల నిర్వహణ మరోవైపు.. అసలు ఈ రెండు విధానాల మధ్య ఉన్న సంబంధం ఏమిటి? కాంట్రాక్టర్ టన్నేజ్ ప్రాతిపదికన పనులు నిర్వహిస్తున్నప్పుడు మళ్లీ ఎం అండ్ ఆర్ మస్టర్లను ఆన్‌లైన్ విధానంలో ఎందుకు అనుసంధానం చేస్తున్నారు? ఈ విధానం వల్ల ఎవరికి ప్రయోజనం? సంస్థకు లాభమా? నష్టమా? కార్మికులకు మాత్రం ఎందుకు ఇబ్బందులు? అనే ప్రశ్నలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయి.

టన్నేజ్ బేసిస్ కాంట్రాక్టు ఉంటే మస్టర్ల అవసరం ఏమిటి...?

సింగరేణిలోని ఇతర ఏరియాలతో పోలిస్తే రామగుండం, మణుగూరు ఎస్ఎంఎస్ ప్లాంట్లలో టన్నేజ్ బేసిస్ విధానం అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాంట్రాక్టర్‌కు టన్నేజ్ ప్రాతిపదికన పనులు అప్పగించినప్పుడు, అదే పనులకు సంబంధించి ఆన్‌లైన్ మస్టర్లను ఎందుకు అనుసంధానం చేస్తున్నారు? టన్నేజ్ బేసిస్ విధానంలో కాంట్రాక్టర్‌కు చెల్లింపులు ఏ ప్రాతిపదికన చేస్తున్నారు? ఎం అండ్ ఆర్ మస్టర్లలో కార్మికుల హాజరు ఏ ప్రాతిపదికన నమోదు చేస్తున్నారు? ఈ రెండు విధానాలను కలిపి అమలు చేయడానికి ఉన్న ఒప్పంద నిబంధనలు ఏమిటి?సింగరేణి ఉన్నతాధికారులు ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం చెప్పాలి. నిబంధనల పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురిచేసే పరిస్థితులు ఉంటే వాటిని తక్షణమే సమీక్షించాలి.

టన్నేజ్ విధానం తొలగిస్తే సింగరేణికి ఆదా కాదా...?

ఇక్కడ అసలు ప్రశ్న ఇదే! టన్నేజ్ బేసిస్ విధానం వల్ల సంస్థకు ఎంత ఖర్చవుతోంది? అదే పనులను టన్నేజ్ బేసిస్ విధానం తొలగించి నేరుగా ఎం అండ్ ఆర్ మస్టర్ల విధానంలో నిర్వహిస్తే సింగరేణికి ఎంత ఆర్థిక ప్రయోజనం కలుగుతుంది?ఒకవైపు టన్నేజ్ కాంట్రాక్టు చెల్లింపులు.. మరోవైపు మస్టర్ల నిర్వహణ.. ఈ విధానం వల్ల సంస్థపై పడుతున్న ఆర్థిక భారాన్ని ఎప్పుడైనా అధికారులు లెక్కించారా? టన్నేజ్ బేసిస్ కాంట్రాక్టు కొనసాగించడం సంస్థకు నిజంగా ఆర్థికంగా ప్రయోజనకరమా? లేక ఎం అండ్ ఆర్ మస్టర్ల విధానంలో పనులు నిర్వహిస్తే సంస్థకు మరింత ఆదా అవుతుందా?ఈ రెండు విధానాలపై సమగ్ర ఆర్థిక విశ్లేషణ ఎందుకు చేయకూడదు? సింగరేణి ఖజానాకు లాభం చేకూర్చే విధానాన్ని అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై లేదా?

మ్యాన్‌పవర్ సరిపోదు.. కార్మికులపై పనిభారం మాత్రం ఎక్కువా...?

టన్నేజ్ బేసిస్ కాంట్రాక్టు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ అవసరమైన మేరకు మ్యాన్‌పవర్‌ను సమకూర్చడం లేదని కార్మికుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తగినంత మంది కార్మికులను కేటాయించకుండా ఉన్న సిబ్బందిపైనే పనిభారం మోపుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.కాంట్రాక్టు నిబంధనల ప్రకారం ఎంతమంది కార్మికులు ఉండాలి? వాస్తవంగా ఎంతమంది విధులకు హాజరవుతున్నారు? ఆన్‌లైన్ మస్టర్లలో ఎంతమంది నమోదు అవుతున్నారు? కాంట్రాక్టర్ సమర్పిస్తున్న బిల్లుల్లో ఎంతమంది కార్మికుల వివరాలు చూపిస్తున్నారు? వాస్తవ పరిస్థితులకు, రికార్డులకు మధ్య ఏమైనా వ్యత్యాసాలు ఉన్నాయా?ఈ వివరాలపై విజిలెన్స్, అంతర్గత ఆడిట్ అధికారులు తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

18 ఏళ్ల చరిత్ర కలిగిన ప్లాంట్‌లో ఇదేం కొత్త ప్రయోగం...?



2008లో ప్రారంభమైన మణుగూరు ఎస్ఎంఎస్ ప్లాంట్‌కు దాదాపు 18 ఏళ్ల చరిత్ర ఉంది. ఇన్నేళ్లుగా కొనసాగుతున్న ప్లాంట్‌లో ప్రస్తుతం అమలవుతున్న మస్టర్ల విధానం, టన్నేజ్ బేసిస్ కాంట్రాక్టు నిర్వహణపై కార్మికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.గతంలో అమలైన విధానాలు ఏమిటి? ప్రస్తుతం తీసుకొచ్చిన మార్పులు ఏమిటి? ఈ మార్పులకు ఎవరు అనుమతించారు? వాటి వల్ల సంస్థకు, కార్మికులకు కలిగిన ప్రయోజనం ఏమిటి? అనే అంశాలపై పూర్తి వివరాలు వెల్లడించాలి.

ప్రాజెక్ట్ ఆఫీసర్ బాధ్యత ఏమిటి? పర్యవేక్షణ ఎక్కడ...?

ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఈ వ్యవహారంపై సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. కాంట్రాక్టర్‌కు టన్నేజ్ బేసిస్‌పై పనులు అప్పగించినప్పుడు మ్యాన్‌పవర్ కొరత ఎందుకు ఏర్పడుతోంది? ఆన్‌లైన్ మస్టర్ల నిర్వహణలో పారదర్శకత ఉందా? కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?
కార్మికుల ఇబ్బందులు అధికారుల దృష్టికి వస్తున్నా పరిష్కారం ఎందుకు కనిపించడం లేదు? కాంట్రాక్టు నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఎవరిది? అధికారులు కేవలం రికార్డులకే పరిమితమవుతున్నారా? లేక క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తున్నారా?

సింగరేణి ఉన్నతాధికారులకు సూటి ప్రశ్నలు...!

1.టన్నేజ్ బేసిస్ కాంట్రాక్టు, ఎం అండ్ ఆర్ ఆన్‌లైన్ మస్టర్లను ఒకేసారి నిర్వహించడానికి ఉన్న నిబంధన ఏమిటి...? 2.టన్నేజ్ బేసిస్ విధానం వల్ల సంస్థకు ఏటా ఎంత ఖర్చవుతోంది...? 3.ఎం అండ్ ఆర్ మస్టర్ల విధానంలో పనులు నిర్వహిస్తే సంస్థకు ఎంత ఆర్థిక ఆదా కలుగుతుంది...? 4.కాంట్రాక్టర్ సరిపడా మ్యాన్‌పవర్ సమకూర్చకపోతే బాధ్యత ఎవరిది...? 5.ఆన్‌లైన్ మస్టర్లు, వాస్తవ కార్మికుల హాజరు, కాంట్రాక్టర్ బిల్లులను ఎప్పుడైనా క్రాస్ చెక్ చేశారా...? 6.ఇతర ఏరియాలతో పోలిస్తే మణుగూరు ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో భిన్నమైన విధానం అమలుకు అనుమతి ఎవరిచ్చారు...?

ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొనాలి...!

మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్, సింగరేణి డైరెక్టర్లు, సీఎండీ తక్షణమే స్పందించి ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో అమలవుతున్న టన్నేజ్ బేసిస్ కాంట్రాక్టు, ఎం అండ్ ఆర్ మస్టర్ల విధానంపై సమగ్ర విచారణ చేపట్టాలి. కాంట్రాక్టు ఒప్పందాలు, టన్నేజ్ లెక్కలు, మ్యాన్‌పవర్ కేటాయింపులు, ఆన్‌లైన్ మస్టర్లు, బిల్లులు, చెల్లింపుల వివరాలను పరిశీలించాలి.సంస్థకు ఆర్థికంగా ప్రయోజనం కలిగించే విధానం ఏదో పారదర్శకంగా లెక్కించి నిర్ణయం తీసుకోవాలి. కార్మికులపై అనవసరమైన పనిభారం పడకుండా చూడాలి. కాంట్రాక్టర్ ప్రయోజనాల కంటే సింగరేణి సంస్థ ప్రయోజనాలు, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి.చివరిగా ఒకటే ప్రశ్న.. టన్నేజ్ బేసిస్ విధానం వల్ల సంస్థకు నిజంగా లాభం ఉంటే ఆ లెక్కలను బయటపెట్టండి. నష్టం ఉంటే ఆ విధానాన్ని కొనసాగించడానికి కారణం ఏమిటో చెప్పండి. ఎం అండ్ ఆర్ మస్టర్ల విధానంలో సంస్థకు ఆదా కలిగే అవకాశం ఉంటే దానిని ఎందుకు పరిశీలించడం లేదు?సింగరేణి అంటే కేవలం కాంట్రాక్టులు, బిల్లులు, మస్టర్లు కాదు.. వేలాది కార్మికుల శ్రమతో నిర్మితమైన సంస్థ. కార్మికులను ఇబ్బందులకు గురిచేసే విధానాలపై మౌనం వీడి, సంస్థకు నష్టం కలగకుండా, కార్మికులకు అన్యాయం జరగకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఈ వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరిపి వాస్తవాలను బహిర్గతం చేయాలని కార్మిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.


తెలంగాణ రక్షణ సేన బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలి

- తెలంగాణ రక్షణ సేనలో జిల్లా నూతన కమిటీల నియామకాలు

- అధ్యక్షులు శిరవేణి స్వప్న,నియోజకవర్గ అధ్యక్షుడు సలేంద్ర కొమురయ్య

వార్త దీపిక న్యూస్

క్షేత్రస్థాయిలో తెలంగాణ రక్షణ సేన పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడంతోపాటు బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పార్టీ బీసీ సెల్ కమిటీలను నియమించామ ని తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు శిరవేణి స్వప్న, నియోజక వర్గ అధ్యక్షుడు సలేంద్ర కొమురయ్య స్పష్టం చేశారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నూతన కమిటీలను స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు శిరవేణి స్వప్న, పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు సలేంద్ర కొమురయ్య అధికారికంగా ప్రకటించారు. క్షేత్రస్థాయిలో సంఎడి క్రు బాధ్యతలు అప్పగించారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు శిరవేణి స్వప్న,నియో వర్గాల హక్కుల సాధన కోసం నూతన కమిటీల ప్రతినిధులు సైనికుల్లా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత సంకల్పించిన పాంచజ న్యాలైన నాణ్యమైన ఉచిత విద్య,వైద్యం,ఆరోగ్యం,సామాజిక న్యాయం వంటి ఐదు కీలక అంశాలతో పాటు,భూమి లేని నిరుపేదలకు, నిర్వాసితు లకు అండగా నిలిచే ప్రతిష్టాత్మక భూలక్ష్మి-ఎకరం భూమి విధానాన్ని గ్రామగ్రామాన ప్రతి గడపకూ చేరవేసే బాధ్యతను కార్యకర్తలు భుజానకెత్తు కోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు గడువు పొడిగింపు కోసం పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత స్వయంగా ఎన్నికల సంఘాన్ని కలిసి పోరాడారని, ఆమె విజ్ఞప్తికి స్పందించి గడువు పెంచినందుకు ఎన్నికల కమిషన్‌కు పెద్దపల్లి జిల్లా కమిటీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



నూతనంగా ఏర్పాటైన పార్టీ ఎజెండాను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి విద్యార్థి, పట్టభద్రుడు వెంటనే ఓటు హక్కు నమోదు చేసుకునేలా నాయకులు క్షేత్రస్థాయిలో సహకరించాలని కోరారు. రాబోయే రోజుల్లో పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ రక్షణ సేనను తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని నాయకులు స్పష్టం చేశారు. తమపై సంపూర్ణ విశ్వాసం తో గురుతర బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితకు నూతన బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉస్తెం శ్రీనివాస్, కమిటీల బాధ్యులు కృతజ్ఞతలు తెలుపగా, కొత్తగా ఎన్నికైన వారికి స్థానిక నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984